నిరుపయోగంగా మురుగు కాల్వ



ధర్మసాగర్: ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని ఆటో స్టాండ్ సమీంపలోని మురుగు కాల్వ పిచ్చిమొక్కలు ఆవాసంగా మారి నిరుపయోగంగా మారింది. దీనిని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440715635

ఆనందం..ఆవేదన

- చెత్తా, చెదారం, ముళ్ల కంపలతో నిండిన ఎస్సారెస్పీ కాల్వ
- ముందుకు సాగని పారకం నీరు
- ఇబ్బందులు పడుతున్న చివరి ఆయకట్టు రైతులు

కమలాపూర్: రబీ సాగు కోసం ఎస్సారెస్పీ కాల్వల ద్వారా సాగు నీరు విడుదల చేయడంతో కర్షకులు హర్షాతిరేకాల్లో మునిగిపోయారు. కాల్వలన్నీ చెత్తా, చెదారం, ముళ్ల కంపలతో నిండిపోవడంతో ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయగానే ఆ నీటితో పాటు చెత్తా, చెదారం, ముళ్ల కంపలు కొట్టుకుని వచ్చాయి.దీంతో డ్రాప్‌ల వద్ద అవి పేరుకుపోతుండటంతో కర్షకులకు కష్టాలూ మొదలయ్యాయి. చెత్తా, చెదారం పేరుకుపోయిన కారణంగా కాల్వ నీళ్లు దిగువకు పోలేని పరిస్థితి నెలకొంది. కొందరు రైతులు కాల్వ అడుగు భాగంలో గండ్లు పెట్టి తమ పొలాలకు నీళ్లు పారించుకుంటుండటంతో చివరి ఆయకట్టుకు నీరందని దుస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న ఎస్సారెస్పీ సిబ్బంది రైతుల సాయంతో కాల్వల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగిస్తున్నారు.కాల్వల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగించడంతో పాటు అడుగు భాగంలో పెట్టిన గండ్లను పూడ్చివేసి చివరి ఆయకట్టుకు నీరందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



నీటితో కళకళలాడుతున్న ఎస్సారెస్పీ కాల్వ



కాల్వల్లోని చెత్తా, చెదారం తొలగిస్తున్న రైతులు

న్యూస్ బాక్స్

ఎస్సైని కలిసిన టీఆర్ఎస్ నాయకులు



ఎస్సైకి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

ధర్మసాగర్: వేలేరు ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వీరభద్రరావును శుక్రవారం వేలేరు మండల టీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎఎస్సైగా ప్రమోషన్ పొందిన ఉమాకాంత్‌ను సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాంగోపాల్ రెడ్డి, నాయకులు రాజమల్లయ్య, జోడు ముంతల రవీందర్, సుధాకర్, కిరణ్‌పాల్, శివాజీ, మారబోయిన రాజు పాల్గొన్నారు.

ఎల్ఈడీ లైట్లు ప్రారంభించిన సర్పంచ్



ఆన్ చేసి ప్రారంభిస్తున్న సర్పంచ్ రజిత

ధర్మసాగర్: మండల కేంద్రంలోని ప్రధాన రోడ్ల వెంట ఏర్పాటు చేసిన నూతన ఎల్ఈడీ లైట్లను శుక్రవారం స్థానిక సర్పంచ్ కొలిపాక రజిత ప్రారంభించారు. విద్యుత్ ఆదాతోపాటు, తక్కువ నిర్వహన భారం కలిగిన ఎల్ఈడీ లైట్లను ప్రస్తుతం ఆన్‌ఆఫ్ సౌకర్యం ఉన్న చోట్లలలో ఏర్పాటు చేసామని సర్పంచ్ చెప్పారు. త్వరలో గ్రామంలో విడతల వారీగా ఏర్పాటు చేస్తామని సర్పంచ్ తెలిపారు.

ఈ నెల 9న వికలాంగుల బస్‌మేళా

భీమదేవరపల్లి: ఈ నెల 9వ తేదీన మండలంలోని ముల్కనూర్ బస్టాండ్‌లో వికలాంగుల బస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ముల్కనూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వంగ రవి తెలిపారు. వికలాంగులు బస్ పాసుల కోసం సదిరం సర్టిఫికెట్, రెండు పాసుపోర్టుసైజు ఫొటోలతో హాజరుకావాలన్నారు.

పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

కమలాపూర్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జీ ఈర్ల కుమార్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన బీజేపీ అధికారం చేపట్టి 1500 రోజులు గడుస్తున్నా వర్గీకరణపై మాట్లాడటం లేదన్నారు. మాదిగలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే జాతీయ స్థాయిలో నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిలువేరు సంపత్, నద్దునూరి ప్రసాద్, పుల్ల శ్రీనివాస్, మంద రవీందర్, ముత్యాల రమేష్, పెర్క శ్రీనివాస్, రామంచ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ధర్మసాగర్: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయటాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ మండల నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుడివెనుక దేవేందర్ మాటాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కొలిపాక రజిత, వ్యవసాయ సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు రేమిడి మహేందర్‌రెడ్డి, దంతూరి చంద్రశేఖర్, చాడ కుమార్, కొలిపాక రమేష్, లాల్‌మహ్మద్, బొడ్డు సోమయ్య, మర్రిపెల్లి సుధాకర్, లసుమయ్య, మొండయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



లోకల్ వాయిస్

నక్కల తూము కాల్వను పునరుద్ధరించాలి



ధర్మసాగర్: ధర్మసాగర్ రిజర్వాయర్‌పై నిర్మించిన నక్కల తూము కాల్వను పునరుద్ధరించాలి. నక్కలతూము కాల్వపూడుకుపోవటంతో పాత ఆయకట్టు రైతులకు తూము ద్వారా సాగునీరు అందటంలేదు. -టి.రాజేందర్ రెడ్డి , ధర్మసాగర్

9 నుంచి వాలీబాల్ పోటీలు

కమలాపూర్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మండలంలోని గూడూరులో ఈ నెల 9 నుంచి 12 వరకు వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో వరంగల్ అర్బన్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు శివ కుమార్, రమేష్, అఖిల్, వినయ్‌సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 8 వరకు రూ.200 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 8179454566, 9866351385, 8978649415, 9502733320 నంబర్లలో సంప్రదించాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కమలాపూర్: మండలంలోని గోపాల్‌పూర్‌కు చెందిన కొండపాక రమకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైంది. రూ.4.30 లక్షల చెక్కును రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ శుక్రవారం బాధిత కుటుంబీకులకు హైదరాబాద్‌లో అందజేసినట్లు సర్పంచ్ వక్కల రజితశ్రీనివాస్, ఎంపీటీసీ ముంజ పద్మసత్యం తెలిపారు. మెదడులో రక్తం గడ్డ కట్టి బాధపడుతున్న రమ ఆపరేషన్ రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. పేద కుటుంబానికి చెందిన రమ కుటుంబీకులు తమను ఆదుకోవాలని మంత్రి ఈటలను వేడుకున్నారు.దీంతో వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేయించినట్లు వారు తెలిపారు.

వెండితెర



మాతంగి
అన్నపూర్ణ థియేటర్
(ముల్కనూర్)
మాతంగి
సారథి కళామందిర్
(కమలాపూర్)

అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చంద్రమౌళి



ఎల్కతుర్తి: తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా దామెర గ్రామానికి చెందిన సాతూరి చంద్రమౌళిని నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మసయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వారిని విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో చైతన్య పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల రవి, మండల అధ్యక్షుడు జూపాక జడ్సన్, అల్లకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

జాగృతి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా విక్రమ్



ఎల్కతుర్తి: తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం (టీజేవీఎస్ఎఫ్) మండల అధ్యక్షుడిగా గొడిశాల విక్రమ్‌గౌడ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పబ్బోజు శ్రీకాంత్ చారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్‌గౌడ్ మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మైనర్ బాలిక అదృశ్యం



ధర్మసాగర్: మైనర్ బాలిక అదృశ్యమైన ఘటన ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ధర్మసాగర్ ఎస్సై కుమారస్వామి కథనం ప్రకారం.. ఉనికిచర్ల గ్రామానికి చెందిన కేశబోయిన రచన (17) ఈ నెల 3వ తేదిన ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం వెతికినా ఆమె జాడ తెలియలేదు. ఈ మేరకు శుక్రవారం ధర్మసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆహ్లాదం..ఆస్పత్రి ఆవరణం



ధర్మసాగర్: ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో పచ్చదనంపై సిబ్బంది ప్రత్యేక చొరవ చూపిస్తు మొక్కల సంరక్షణ, పచ్చని గడ్డి జాతులను ఆస్పత్రి ఆవరణంలో పెంచటంతో పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.

బిల్ కలెక్టర్‌పై దాడి హేయమైన చర్య

- ఎస్సీ, ఎస్టీ కారోబార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బోనగిరి పోచయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బోనగిరి పోచయ్య

భీమదేవరపల్లి: నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం పోతంగల్ బిల్ కలెక్టర్ అఖిల్‌పై ఆసరా పింఛన్ లబ్ధిదారుడి కుమారుడు నయీం కత్తితో దాడి చేయడం హేయమైన చర్య అని ఎస్సీ,ఎస్టీ కారోబార్లు, జీపీ ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి పోచయ్య అన్నారు. భీమదేవరపల్లిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేలి ముద్రలు పడక లబ్ధిదారుడికి డబ్బులు ఇవ్వకపోవడంతో కత్తితో దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చాలీ చాలనీ వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న తమపై ఇలాంటి దాడులు జరగడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. వెంటనే నయీంను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. దాడిని నిరసిస్తూ శనివారం వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలికి వినతి పత్రం అందించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగులు తరలిరావాలన్నారు. బిల్ కలెక్టర్లు షాబాద్, రాజయ్య ఉన్నారు.

నిందితులను శిక్షించాలి



వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

ఎల్కతుర్తి: అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను అడ్డుకున్న వీఆర్‌ఏను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ జేస్తూ మండల వీఆర్‌ఏలు శుక్రవారం స్థానిక తహసీల్దార్ మల్లేశానికి వినతి పత్రం అందజేశారు. ఏలిమి మండల అధ్యక్షుడు కుమారస్వామి, ఉపాధ్యక్షుడు బొంకూరి రవీందర్, విష్ణుమూర్తి, ఉపేందర్, నర్సింహులు, ఈశ్వరి, స్వాతి, జయశ్రీ, పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

భీమదేవరపల్లి: భీమదేవరపల్లి మండల విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీని ఎంఈవో సాంబశివరావు శుక్రవారం ఆవిష్కరించారు. టీపీయూఎస్ మండల అధ్యక్షుడు దార్ల మోహన్‌దాస్, ప్రధాన కార్యదర్శి ఎర్ర దయాకర్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మల్హాల్‌రావు, జిల్లా కార్యదర్శి గుడి శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా ప్రవీణ్

హసన్‌పర్తి: కాంగ్రెస్ 58వ డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడిగా పొన్నాల ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన డివిజన్ అధ్యక్షుడు కిషన్‌నాయక్, పోలం అనిల్‌రెడ్డి, పున్నంచందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

చలో హైదరాబాద్‌కు తరలిరావాలి

కాజీపేట రూరల్: ఈ నెల 7న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే రజకుల బహిరంగ సభకు తరలిరావాలని చాకలి ఎస్సీ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రజకులం దరు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

కార్మికుల సంక్షేమానికి సహకరించాలి

హన్మకొండ చౌరస్తా: కార్మికులకు ఈఎస్ ఐ, పీఎఫ్, సర్వీస్ ఫాంలను అందించి వారి సంక్షేమానికి సహకరించాలని వాణిజ్య, వ్యాపార దుకాణాల యజమాన్యాలను కాకతీయ ఆల్‌షాప్స్ వర్కర్స్ యూనియన్ నాయకుడు రవి కోరారు. ఈ మేరకు హన్మకొండ చౌరస్తాలో గల పలు వాణిజ్య, వ్యాపార సంస్థల యజమాన్యాలను కలిశారు. కార్యక్రమంలో సురేష్, భిక్షపతి, బాబురావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంఎస్‌యూఐ సభ్యత్వ నమోదు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని మొదటిగేట్ వద్ద ఎంఎస్‌యూఐ విద్యార్థి సంఘం సభ్యత్వ నమోదు పత్రాలను ఆ సంఘం ఇన్‌చార్జి ఆలువాల కార్తీక్ విడుదల చేశారు.

నేడు ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక

కమలాపూర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శనివారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పద్మావతి, ఏపీఓ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజావేదికలో మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ గ్రామసభల నివేదికలు చదివి వినిపిస్తారన్నారు. ఉదయం 10 గంటలకు జరిగే ప్రజావేదిక కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

ముగిసిన జీపీడీపీ సభ్యుల శిక్షణ

కమలాపూర్: మండలంలో గత నెల 6 నుంచి నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక సభ్యుల శిక్షణ ముగిసింది. శుక్రవారం మర్రిపల్లిగూడెంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో శిక్షకుడు నద్దునూరి సదానందం పారిశుద్ధ్యం, ఆరోగ్యం, పోషకాహారం, నీటి నిర్వాహణ, విద్యుత్ శక్తి నిర్వాహణ, నెట్ బ్యాంకింగ్ తదితర అంశాలపై జీపీడీపీ కార్యాచరణ సభ్యులు, స్వశక్తి గ్రూప్ మహిళలు, సీడీఓలకు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఐనుగాల రత్నాకర్, టీఆర్ఎస్ నాయకుడు పొరండ్ల రమేష్, జీపీడీపీ కార్యాచరణ కమిటీ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, స్వశక్తి గ్రూప్ మహిళలు, సీడీఓలు పాల్గొన్నారు.

ప్రథమ మహాసభను విజయవంతం చేయాలి

కమలాపూర్: ఈ నెల 8న హన్మకొండలో జరిగే ఆర్‌ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆర్‌ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల అసోసియేషన్ మండల అధ్యక్షుడు నాగపురి రవీందర్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. హన్మకొండలోని కేఎల్ఎన్ కన్వెన్షన్‌లో జరిగే ఈ మహాసభకు మండలంలోని ఆర్‌ఎంపీ, పీఎంపీలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల అసోసియేషన్ నాయకులు గట్టు మహేందర్‌గౌడ్, సురేష్, రాజ్‌కుమార్, నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: శాంతి భద్రతల పర్యవేక్షణ

ఇమ్మడి వీరభద్రరావు, వేలేరు ఎస్సై



ధర్మసాగర్:

ప్రశ్న: వేలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్‌లను ఏర్పాటు చేశారా?

జవాబు: ప్రస్తుతం సిబ్బంది తక్కువగా ఉన్నందున కొన్ని గ్రామాలకు వీపీవోలు లేరు. అవసరమైన సమయాల్లో ఆయా గ్రామాల బాధ్యతలను ధర్మసాగర్ పోలీస్ సిబ్బంది తీసుకునే విధంగా తాత్కాలిక చర్యలు చేపట్టాం. సిబ్బంది రాగానే పూర్తి స్థాయిలో వీపీవోలను కేటాయిస్తాం.

ప్రశ్న: మండలంలోని ఏఏ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు, ఇంకా ఏఏ గ్రామాల్లో ఏర్పాటు చేస్తారా?

జవాబు: ప్రస్తుతం వేలేరు మండల కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానించాం. పీచర, కొత్తకొండ జాతర సందర్భంగా ఎర్రబెల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాం. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రతి గ్రామంలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న: వాహనదారులకు నిబంధనలు పాటించాలని సూచిస్తారా?

జవాబు: మండల పరిధిలోని ఆటోడ్రైవర్లందరికీ ఇటీవలే కౌన్సెలింగ్ నిర్వహించాం. జనవరి 31 లోపల వాహనానికి చెందిన అన్ని ధృవపత్రాలు,లైసెన్స్ కలిగిండాలి. ప్రయాణికుల పట్ల ముఖ్యంగా మహిళా ప్రయాణికులపట్ల మర్యాదగా ప్రవర్తించాలి. ప్రతి ద్విచక్రవాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి.

ప్రశ్న: మండల ప్రజలకు పోలీసు శాఖ నుంచి ఎటువంటి సూచనలు చేస్తారు?

జవాబు: ఫిర్యాదుదారులు నిర్భయంగా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలి, దళారులను నమ్మవద్దు. మహిళలు, విద్యార్థినిలు ఎటువంటి ఇబ్బందులకు, వేధింపులకు గురైనా 100, లేదా పోలీస్ స్టేషన్‌లో ధైర్యంగా ఫిర్యాదు చేయాలి, వారి వివరాలు గోప్యంగా ఉంచి నిందితులపై చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరు యూనిఫాం లేని పోలీస్‌గా భావించి శాంతి భద్రతల విషయంలో పోలీసులకు పూర్తి సహకారం అందించాలి.



న్యూస్ బాక్స్

బహిరంగ మల, మూత్ర విసర్జనకు జరిమానా

వరంగల్ అర్బన్: వరంగల్‌లోని 27వ డివిజన్‌లో బహిరంగ మల, మూత్ర విసర్జనకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి శుక్రవారం జరిమానాలు విధించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధంలో ఉండటంతో బహిరంగంగా మల, మూత్ర విసర్జన చేస్తున్న పలువురు వ్యక్తులను గుర్తించి రూ.300 జరిమానా విధించి వసూలు చేసినట్లు సానిటరీ సూపర్ వైజర్ సుధాకర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ భీమయ్యలు తెలిపారు.

మేయర్‌ను కలిసిన సీపీఎస్ ఉద్యోగ సంఘం నాయకులు

వరంగల్ అర్బన్/ ఖిలావరంగల్: సిద్దిపేటలో ఈనెల 7న జరుగనున్న అయుత ధర్మ దీక్ష కోసం అనుమతి ఇవ్వాలని మేయర్ నన్నపునేని నరేందర్‌కు ఉద్యోగ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం గ్రేటర్ ప్రధాన కార్యాలయంలో మేయర్ కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. ఆయనను కలిసిన వారిలో సీపీఎస్ యూనియన్ నాయకులు ఆనంద్ కుమార్, హరికుమార్, విజయ్, చార్లెస్, జీవన్,ప్రవీణ్, గపూర్, సునీల్ తదితరులు ఉన్నారు.

లోకల్ వాయిస్

దోమల బెడదను నివారించాలి



కాశిబుగ్గ: వరంగల్ 14వ డివిజన్ శాంతినగర్‌లో దోమల బెడద అధికంగా ఉంది. శాంతినగర్ కాలనీ వడ్డెపెల్లి చెరువును ఆనుకొని ఉండడంతో విపరీతమైన దోమలు వస్తున్నాయి. శాంతినగర్ ప్రాంతంలో రోజు ఫాగింగ్, ఆయిల్‌బాల్స్ వెస్తు, దోమల లార్వాతో పాటు సంచారాన్ని అరికట్టాలి.

– ఆమంచ నాగరాజు, స్థానికుడు

చెత్తను తొలగించాలి



వరంగల్ 16వ డివిజన్ లక్ష్మీపురం కమేళ వద్ద డంపర్‌బీన్ నిండిపోయిన పారిశుద్ధ్య కార్మికులు చెత్తను తరలించారు. ఎప్పుడూ పేరుకుపోయి ఉంటుంది. మున్సిపల్ అధికారులు, సిబ్బంది కమెళా వద్దనున్న చెత్తను తొలగించడానికి శ్రద్ధ చూపరు.

– బూదుల కుమార్, స్థానికుడు

మేదర కాలనీలో సమస్యల మోత

- రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీరు కరువు
- ఇబ్బందుల్లో స్థానికులు
- పట్టించుకోని అధికారులు

ఖిలా వరంగల్: వరంగల్ 18వ డివిజన్ మేదర కాలనీలో సమస్యల మోత మోగుతోంది. వందల ఏళ్ల చరిత్ర గల మేదరవాడ సమస్యలకు కేంద్రంగా మారింది. నగర నడిబొడ్డులో ఉన్నప్పటికీ మారుమూల ప్రాంతం కన్నా అధ్వాన్నంగా దర్శనమిస్తోంది. ఎన్నో ఏళ్ల క్రితం పలు ప్రాంతాల నుంచి బతుకు దెరువు కోసం పొట్ట చేత పట్టుకుని వలస వచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మేదర కుటుంబాలు వెదురు బొంగుతో తయారు చేసిన పలు రకాల వస్తువులను విక్రయించి జీవనం సాగిస్తుంటారు. వరంగల్ చౌరస్తా, రైల్వేగేట్, అండర్‌బ్రిడ్జి వెళ్లాలంటే మేదరకాలనీ నుంచే వెళ్లాల్సి ఉంటుంది. ఎన్నో ఏళ్ల క్రితం సీసీ నిర్మించినప్పటికీ గుంతలమయంగా మారింది. ఈరోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఇక్కడి సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉండిపోయింది. వర్షం వస్తే అరగంటపాటు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోతాయి. దీంతోపాటు మురుగునీరు ఇళ్లలోకి వచ్చి వారం రోజులైన దుర్గంధం వీడదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగడానికి పనికి రాని బోరు నీటిని గత్యంతరం లేని స్థితిలో తాగుతున్నారు.

శంకుస్థాపనకే సీసీ రోడ్డు..

2016లో రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొండా సురేఖ శంకుస్థాపన చేసినప్పటికీ నేటికీ పనులు ప్రారంభం కాలేదు. కాలనీల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో వ్యాపారులు ఎక్కడి వేసిన చెత్తాచెదారం అక్కడే దర్శనమిస్తోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కాలనీ అభివృద్ధిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.





మేదరవాడలో గుంతలమయంగా ఉన్న సీసీరోడ్డు

సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలి..



మా కాలనీలోసీసీ రోడ్లు, విశాలమైన డ్రెయినేజీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నం. పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యంతో డ్రెయినేజీలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. దుర్వాసన, పందులు, దోమల స్వైర విహారంతో సతమతమవుతున్నం. అధికారులు స్పందించాలి.

– సూర్యనారాయణ, కాలనీ వాసి

పైపులైన్ల లీకేజీలను అరికట్టాలి...



మేదరవాడలో తాగునీటి పైపులైన్లు ఉన్నప్పటికీ దుర్వాసనతో కూడిన నీరు సరఫరా అవుతోంది. ప్రధాన పైపులైన్ లీకేజీ కావడంతో మురుగునీరు కలుషితమైతుంది. కాలనీలో ఇప్పటికీ మట్టి రోడ్లే ఉన్నాయి. అధికారులు స్పందించి లీకేజీలను అరికట్టాలి.

–సుగుణ, స్థానికురాలు

స్థలం కేటాయించాలని ఎమ్మెల్సీకి వినతి

కాశిబుగ్గ: ప్రతి సంవత్సరం ఓ సిటీలో రావణ వధను నిర్వహించేందుకు స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. గత 30 సంవత్సరాలుగా ఓసిటీలోని ఖాళీ స్థలంలో 1.25 లక్షల మంది జనాల మధ్యన రావణసుర వధను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం ఆ స్థలం 'కుడా'కు సంబంధం లేకున్నా ప్లాట్లుగా చేసి వేలం పాట వేయడంతో పాటు ఉత్సవాలకు అంతరాయం కలిగిస్తున్నారని ఎమ్మెల్సీకి వివరించారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పీఓ అజిత్‌రెడ్డిలతో మాట్లాడారు. ఈ నెల 11, 12 తేదీల్లో నిర్వహించే వేలం పాటలో దసరా ఉత్సవ సమితి నిర్వహించే రావణ వధ స్థలాన్ని వదిలివేయాలని, ఉన్నతాధికారులతో మాట్లాడుతానని సూచించినట్లు వారు తెలిపారు. ఉత్సవ సమితి కన్వీనర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బయ్య స్వామి, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, ముఖ్య ప్రతినిధులు ఓని భాస్కర్, గుళ్లపెల్లి రాజ్‌కుమార్, ఓంప్రకాష్ కొలారియా, సిద్దోజు శ్రీనివాస్, బాకం హరిశంకర్, వేముల నాగరాజు, గోగికార్ కిరణ్, రామ యాదగిరి, లక్ష్మన్, సత్యనారాయణ, గోపి, బాలమోహన్, చింతం రాజు సిలివేరు పవన్, క్యాతం రంజిత్ ఉన్నారు.



వినతిపత్రం ఇస్తున్న దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు

ఆర్థికాభివృద్ధి సాధించాలి

వరంగల్: ప్రభుత్వం అందిస్తున్న నిధులతో మహిళా సంఘాల్లోని మహిళలు మరింత ఆర్థికాభివృద్ధి సాధించాలని స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, 28వ డివిజన్ కార్పొరేటర్ ఝెలుగం లీలావతి అన్నారు. శుక్రవారం కొత్తవాడలోని కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కాకతీయ స్లమ్ సమాఖ్య 6వ వార్షికోత్సవ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం సమాఖ్యకు అందిస్తున్న నిధులతో చిన్నతరహా పరిశ్రమలను డివిజన్‌లో ఏర్పాటు చేసుకొనేందుకు మహిళలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఝెలుగం సత్యనారాయణ, సీఈఓ రమ, రిసోర్సు పర్సన్ రేణుక, సమాఖ్య అధ్యక్షురాలు మేర్గు సుజాత, టీఎల్ఎఫ్ రేణుక, స్త్రీనిధి ఆర్‌పీ నవత, ఓ బీలు రిజేశ్వరీ సావిత్రి, సరస్వతి, లక్ష్మీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ లీలావతి

పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ మండల అధ్యక్షుడిగా రవి



ఐనవోలు: మండలంలోని పంథిని గ్రామానికి చెందిన బండి రవిగౌడ్‌ను పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఐనవోలు మండలాధ్యక్షుడిగా నియమించినట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి బాలుగౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్సీని కలిసిన కట్టయ్య

కరీమాబాద్: ఇటీవల తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన దళిత రత్న బొమ్మల్ల కట్టయ్య శుక్రవారం ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురళీధర్ రావు కట్టయ్యను అభినందించారు. బొమ్మల్ల అంబేద్కర్, చేరాలు, మహేందర్, సిద్దార్థ తదితరులున్నారు.

అంధుల పాఠశాలలో అన్నదానం

దేశాయిపేట: పోచమ్మమైదాన్‌లోని లూయి బ్రెయిలీ అంధుల ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం క్రిస్టియన్ లవ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సొసైటీ ఫౌండర్, చైర్మన్ ఎం.ఎస్.రాజు, రంజితం, సుధాకర్, పాఠశాల నిర్వాహకులు నలివెల కుమారస్వామిలు పాల్గొన్నారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



యాకయ్య(ఫైల్)

ఐనవోలు(వర్ధన్నపేట): కడుపునొప్పి భరించలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం ఐనవోలు మండల కేం ద్రంలో చోటు చేసుకుం ది. ఐనవోలు ఎస్సై అశోక్‌కుమార్ కథనం ప్రకారం.. ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బోళ్లపెల్లి యాకయ్య(60) గత కొంత కాలంగా కడుపు నొప్పితో భాధ పడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం తీవ్రమైన కడుపు నొప్పి వచ్చింది. దీంతో భరించలేక ఊరి బయట ఉన్న ఓ వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం రైతులు కుటుంబ సభ్యులకు తెలపడంతో సంఘటనా స్థలానికి వెళ్లి బోరున విలపించారు. మృతుడికి భార్య సుభద్ర, కుమారుడు రంజిత్ ఉన్నారు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్వ్యూ



పేరు: నర్సింహారాజు
హోదా: సూపరింటెండెంట్, వరంగల్ హెడ్ పోస్టాఫీసు
అంశం: వినియోగదారుల సేవలు

ఖిలా వరంగల్:

ప్రశ్న: వరంగల్ డివిజన్‌లో ఎన్ని సబ్ డివిజన్లు ఉన్నాయి.?

జవాబు: వరంగల్ డివిజన్ అర్బన్, రూరల్ జిల్లాల్లో విస్తరించి ఉంది. తపాలశాఖకు నాలుగు సబ్ డివిజన్లు వరంగల్(ఎస్), వరంగల్ (ఎన్) నర్సంపేట, మహబూబబాద్ ఉన్నాయి.

ప్రశ్న: ఎంతమంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.?

జవాబు: వరంగల్ డివిజన్ పరిధిలో సూపరింటెండెంట్‌తో పాటు మొత్తం 788 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

ప్రశ్న: డివిజన్‌లో గ్రేడ్ అధికారులు ఎంతమంది ఉన్నారు.?

జవాబు: గ్రేడ్ అధికారులు 346 మంది ఉన్నారు. బ్రాంచి కార్యాలయాలు 303, సబ్ కార్యాలయాలు 42, హెచ్‌ఓలు 2, ఉన్నాయి. ఇద్దరు అసిస్టెంట్ సూపరింటెండెంట్లు పర్యవేక్షిస్తున్నారు. ఏ క్లాస్ తపాలశాఖలు డోర్నకల్, నర్సంపేట, న్యూ మహబూబబాద్, తొర్రూరు, బీ క్లాస్ తపాలశాఖలు దేశాయిపేట, ధర్మారం, కేసముద్రం, కురవి, మరిపెడ, నెక్కొండ, పర్వతగిరి, వర్ధన్నపేట పని చేస్తున్నాయి.

ప్రశ్న: ఖాతాదారులకు ఏ విధమైన సేవలు అందిస్తున్నారు.?

జవాబు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేస్తున్నాం. ఖాతాదారులకు అత్యంత సాంకేతిక పరమైన సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తున్నాం.

ప్రశ్న: ఖాతాదారులకు ఎన్ని రకాల సేవలు అందుతున్నాయి.?

జవాబు: తపాలశాఖ ఉత్తరాలను చేరవేస్తూనే సేవింగ్, రికరింగ్ డిపాజిట్స్, పోస్టల్ శాఖ మినీ బ్యాంకు పనిచేస్తుంది. ఇతర సేవలు ఆధార్ కరక్షన్ సెంటర్, ఉపాధి హామీ పథకం, ఆసరా పెన్షన్, ఆన్‌లైన్ సేవలు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ బాండ్ పేపర్స్, ఇతర సేవలు అందుతున్నాయి.

విద్యార్థికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రకాష్‌రావు

వరంగల్ చౌరస్తా: ఉన్నత విదేశీ విద్య కోసం వెళ్తున్న ఓ నిరుపేద ఆర్యవైశ్య విద్యార్థికి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్థిక సాయం అందచేసింది. శుక్రవారం వరంగల్ ఆర్‌ఎన్‌టీ రోడ్డులోని ఆర్యవైశ్య భవన్‌లో పట్టణ అధ్యక్షుడు గుండా ప్రకాశ్ రావు విద్యార్థి నేరేళ్ల అఖిల్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మల్యాల వీరమల్లయ్య, సీతారాం, మార్కండయ్య, సరాబు పద్మనాభం, విజయలక్ష్మి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

ఐనవోలు: మండలంలోని పున్నేలు గ్రామానికి చెందిన కత్తి సుశీల (70) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందింది. సమాచారం అందుకున్న జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి శుక్రవారం పున్నేలుకు చేరుకుని చిన్ననాటి మిత్రుడు కత్తి బుచ్చయ్య భార్య సుశీల మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని మృతదేహాన్ని స్వయంగా మోసుకుంటూ వెళ్లారు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్తిరెడ్డి కేశవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్‌రావుకు సన్మానం

కరీమాబాద్: నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు దున్నాల శ్రీనివాస్‌రావు దంపతులను శుక్రవారం ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఉపాకర్ రెడ్డి మాట్లాడారు. డి. శ్రీకాంత్, తరాల రాజమణి, జక్కం దామోదర్, దేవరాజ్, ఐలేశ్వర్, స్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బుస్..బుస్..



హసన్‌పర్తి: హసన్‌పర్తి రెవెన్యూ కార్యాలయంలో నాగుపాము హల్‌చల్ చేసింది. కార్యాలయంలో నాగుపాము ప్రత్యక్షంలో అధికారులు, సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే పామును పట్టే వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సుబ్బయ్యపల్లికి చెందిన పుట్ట జయాకర్ (జేకే) సంఘటన స్థలానికి చేరుకుని నాగుపామును తమ ఆదీనంలోకి తీసుకున్నాడు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కరీమాబాద్: నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ రూపకర్త టీఆర్‌ఎస్ నాయకుడు బత్తుల కుమార్, నల్గొండ రమేష్, టీ.రమేష్‌బాబు, కత్తెరశాల వేణుగోపాల్, బయ్య స్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి



అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న హన్మంతరావు

ఖిలా వరంగల్: పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని లయన్స్ క్లబ్ బాధ్యుడు ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ హన్మంతరావు పిలుపునిచ్చారు. శుక్రవారం శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్, 101 సామాజిక సేవా విభాగం ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల పరశురాములు, పూర్ణచందర్, వడ్నాల నరేందర్, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, నర్సింహారాములు, డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా, హెచ్‌ఎం కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు

ఖిలా వరంగల్: వరంగల్ 8వ డివిజన్ విశ్వనాథకాలనీలో ఫీరానే పీర్ హజ్రత్ గౌసీ ఏ ఆజామ్ దస్తగీర్ రహిమతుల్లా ఆలై కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లింలు స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కర్నె రవీందర్, మాసూక్ రబ్బానీ, అజీద్ బాబా, జహీర్ పాషా, ఎండీ అజీజ్, షకిల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మరో దఫా బయోడేటాల స్వీకరణ

వరంగల్ అర్బన్: స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమ నాయకుల బయోడేటాలను మరో దఫా స్వీకరిస్తున్నట్లు అర్బన్ జిల్లా కన్వీనర్ మరుపల్లి రవి తెలిపారు. శుక్రవారం గ్రేటర్ వరంల్ ప్రధాన కార్యాలయ ఆవరణలో బయోడేటాలను స్వీకరించారు. తెలంగాణ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సంఘం సభ్యులు చంద్రమోహన్, కాడారి రవి, మలకుమ్మరి పరశురాములు, పప్పుల మంజుల, యాదగిరి, సురేందర్ సోమ మధుకర్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

రామన్నపేట: ఎంవీ యాక్టు బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంజీఎం ఆస్పత్రి ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహబూబ్‌పాషా మాట్లాడుతూ ఎంవీ యాక్టు బిల్లు ఆమోదం పొందితే డ్రైవర్ వృత్తిలోకి ఎవరూ రాని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సిలువేరు కరుణాకర్, కాడబోయిన లింగయ్య, సలాం, మనన్, జాఫర్; సతీష్, శ్రీను, ముజాహిద్, ప్రశాంత్, ఏకాంభ్రం, కుమారస్వామి, శ్రీనివాస్ కుమారస్వామి, కిరణ్, శంకర్, అఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

శబరిమలకు తరలిన స్వాములు



ఇరుముడి కట్టుకుంటున్న స్వాములు

వరంగల్: అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు హరిహరసుతుడిని దర్శించుకునేందుకు ఇరుముడి కట్టుకుని శబరికొండకు ప్రయాణం అవుతున్నారు. నగరంలోని ఆరెపల్లి సమీపంలోని హరిహరక్షేత్రం, భద్రకాళీ దేవాలయం సమీపంలో శ్రీధర్మశాస్త్రా ఆలయంలో ఇరుముడి కట్టుకునే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. శ్రీధర్మశాస్త్ర ఆలయంలోని గురుస్వామి సుభ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో నిత్యం ఇరుముళ్లు కట్టికొని శబరికి తరలుతున్నారు.

కరీమాబాద్‌లో ఇంటింటి సర్వే

కరీమాబాద్: నగరంలోని 21వ డివిజన్ కరీమాబాద్ నానమియాతోటలో శుక్రవారం కరీమాబాద్ టీమాస్ కన్వీనర్ ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో సమస్యలపై టీమాస్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడారు. స్థానిక సమస్యలను అధికారులు పరిష్కరించాలని కోరారు. అబ్బు, ఆలమ్, సింగారపు కృష్ణ, జ్యోతి, రాధిక, పద్మ, గౌసియా, సతీష్, మల్లేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కార్యదర్శిని కలిసిన మహిళా కూలీలు

వరంగల్ సిటీ: చిల్లర మిర్చిని ఏరుకుని గత 30 సంవత్సరాలుగా మార్కెట్‌ను నమ్ముకుని బతుకుతున్నామని, మా పొట్ట మీద కొట్టవద్దని చిల్లర మిర్చిని ఏరుకునే మహిళా కూలీలు శుక్రవారం మార్కెట్ కార్యదర్శి పి. నిర్మలను తన ఛాంబర్‌లో కలిసి వేడుకున్నారు. తాము ఎవరికీ అన్యాయం చేయడం లేదని, రైతులు మార్కెట్‌లో అన్యాయానికి గురి కాకుండా మార్కెటింగ్ శాఖ, మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు మార్కెట్ బైలా నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నామని చిల్లర, జీరో దందాను ఎట్టి పరిస్థితిల్లో అంగీకరించేది లేదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

గుర్తింపు కార్డులు ఇవ్వాలి

వరంగల్ సిటీ: మార్కెట్‌లో బండ్ల మోత హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొంపెల్లి ధర్మరారజు, కార్యదర్శి పి. నిర్మలను కలిసి వినతిపత్రం అందజేశారు. మార్కెట్ జారీ చేసిన నిబంధనల ప్రకారం వ్యాపారుల లెటర్ ప్యాడ్, సంతకాలతో గుర్తింపు కార్డులతో దరఖాస్తు చేసుకోగా ఇంతవరకు అందలేదని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు కలకొట్ల తరుణ్, పాలెపాక కుమారస్వామి, వెంకటేశ్, శ్రీను, బాలు కోర్నెల్, శ్రీనివాస్, రాంచందర్, సుధాకర్, జేమ్స్, ప్రశాంత్ పాల్గొన్నారు.



న్యూస్ బాక్స్

కబ్జా భూమిని స్వాధీనం చేసుకోవాలి

హసన్‌పర్తి: భీమారం శివారులోని కబ్జాకు గురైన సర్వే నంబర్ 360/బి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ ఉమారాణికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గుమ్మడి రాములు మాట్లాడారు. భీమారంలోని శివారులోని 360/బీలో సుమారు 5.13 ఎకరాల భూమిని కొంత మంది రియల్ ఏస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుని ప్లాట్లుగా విభజిస్తున్నారని పేర్కొన్నారు. చుంచు రాజేందర్, రజిత, మధు, చందు, కుమార్, పుల్లా అశోక్, రమేష్ పాల్గొన్నారు.

కాజీపేటలో సంబురాలు

కాజీపేట: రాజారపు ప్రతాప్‌ను రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కాజీపేట చౌరస్తాలో షెడ్యూల్డ్ కులాల హక్కుల సాధికరత సంస్థ కార్మిక విభాగం కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న ప్రతాప్‌కు ప్రభుత్వం తగిన అవకాశాన్ని కల్పించడంతో పట్టణంలో స్వీట్లను పంపిణీ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు యమడాల హనుకాంత్, కె.ఉప్పలయ్య, సుభాష్, కె.సులోచన, భాగ్యమ్మ పాల్గొన్నారు.

తవ్వారు..వదిలేశారు

ఎన్‌హెచ్ అధికారుల నిర్వాకం

- ఇబ్బందుల్లో బాపూజీనగర్ వాసులు
- పట్టించుకోని అధికారులు

కాజీపేట: స్మార్ట్‌సిటీలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ మురికి కాల్వ పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ప్రధాన రహదారి వెడల్పు చేయకుండానే నేరుగా ఎన్‌హెచ్ అధికారులు రంగంలోకి దిగి రోడ్డుకు ఒక పక్కన మిషన్లతో కాలువలు తవ్వే పనులను చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లకు ముందస్తుగా ఎటువంటి సమాచారం లేకుండానే పనులు చేపట్టడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజుల కింద కాలువలను తవ్విన అధికారులు సీసీ పనులను చేపట్టకుండా అర్థంతరంగా వదిలేసి వెళ్లారు. దీంతో దుకాణాలు, ఇళ్ల ముందు మిషన్లతో తీసిన గోతులు ప్రమాదకరంగా మారాయి. సొంతఖర్చులతో వెదురు కర్రలతో బల్లలను ఏర్పాటు చేసుకుని దాటుతున్నారు. ఇటీవల ఓ మార్వాడీ దుకాణం యజమాని ఇంట్లోకి వెళ్లడానికి ప్రయత్నించి అదుపుతప్పి కాలువలో పడిపోవడంతో చెయ్యి విరగడమేగాక ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడినట్లుగా పట్టణవాసులు చెబుతున్నారు. దీంతోపాటు పలు కాలనీల నుంచి వస్తున్న వ్యర్థాపు నీరుతో కాలువలు చెరువులను తలపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా పనులు పూర్తి చేయించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.





ప్రమాదకరంగా మారిన కాల్వ బల్లకట్టు

కాలువల్లో నిలిచిన వ్యర్థాపు నీరు

కాల్వలతో ఇబ్బంది పడుతున్నం..



అధికారులు పోక్లయిన్ మిషన్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పేరుతో కాల్వలను తవ్వి అర్థాంతరంగా వదిలేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. కాలువలను దాటుకుని మా దుకాణంలోకి ఎవరూ రాకపోవడంతో గిరాకీ లేకుండా పోయాయి.

– నల్లెల సోమేశ్వర్‌రావు, కాజీపేట

ప్రమాదకరంగా కాలువలు..



ప్రధాన రహదారి పక్కన తవ్విన కాలువలు ప్రమాదకరంగా మారాయి. వీటిని దాటాలంటే సర్కాస్ ఫీట్లు చేయాల్సి వస్తుంది. ఇటీవల ఒకరిద్దరు కాలువలను దాటడానికి ప్రయత్నించి నీటి గుంతలో పడడంతో చెయ్యి విరిగింది.

–ఏదునూరి శ్రీనివాస్, కాజీపేట

లోకల్ వాయిస్

ఓబీసీలో చేర్చాలి..



కాజీపేట అర్బన్: ఆరె కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలి. వ్యవసాయమే కులవృత్తిగా కొనసాగిస్తున్న వారికి సబ్సిడీ రుణాలు అందించాలి. కమ్యూనిటీ భవనాల నిర్మించాలి.

– హింగె శివాజీ, హన్మకొండ.

హాస్టళ్లను ఏర్పాటు చేయాలి



నిరుపేదలైన ఆరె కుల విద్యార్థులకు హాస్టళ్లను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశం కల్పించాలి.

–కొల్లూరి ఖండేరావు, స్థానికుడు

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

హన్మకొండ కల్చరల్: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, రేవతి దంపతులు కవలలుగా జన్మించిన తమ కూమారుడు, కుమార్తెలను తీసుకుని శుక్రవారం చారిత్రాత్మక భద్రకాళి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకుడు భద్రకాళి శేషు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఆలయంలోని ఆదిశంకరాచార్యులు, వల్లభగణపతి, భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వారిని శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రూ.51వేలను ఎమ్మెల్యే విరాళంగా ప్రకటించారు.



అమ్మవారి సన్నిధిలో వినయ్‌భాస్కర్, రేవతి దంపతులు

కాకాజీకాలనీలో వ్యర్థాల తొలగింపు



వ్యర్థాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

హన్మకొండ చౌరస్తా: ఈ నెల 4న 'సాక్షి'లో ప్రచురితమైన 'కాకాజీకాలనీలో సమస్యల తిష్ట' కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు సానిటేషన్ సిబ్బంది డ్రెయినేజీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, కాలనీని శుభ్రం చేశారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

కమ్యూనిటీ హాల్ నిర్మించాలి



హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న నాయకులు

హన్మకొండ: హన్మకొండ లష్కర్ సింగారంలోని దళితవాడలో బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని టీ మాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు టి.ఉప్పలయ్య డిమాండ్ చేశారు. టీమాస్ ఫోరం 45వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో లష్కర్ సింగారం, ఇంజనీర్స్‌కాలనీ, ఆదర్శ కాలనీలో బస్తీ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. దామెర సుదర్శన్, పి.సుజాత, ఆజ్మీర వెంకన్న, బూక్యా నర్సింహ, సులోమోన్, యాదగిరి, రవీందర్, శశికర్ పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో శుక్రవారం గౌవర్నమెంట్ రైల్వే పోలీస్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు, హన్మకొండ హెడ్‌క్వార్టర్ నుంచి డాగ్ స్క్వాడ్‌లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. కాజీపేట జీఆర్‌పీ సీఐ ఎస్.వెంకటేష్, ఆర్‌పీఎఫ్ సీఐ వీరన్న, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫాంలు, ప్రయాణికుల వేచి ఉండు గదులు, రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం ముందు, టిక్కెట్ బుకింగ్ కౌంటర్ల సముదాయం వద్ద తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వస్తువులను, లగేజీలను, ప్రయాణికులను తనిఖీ చేశారు.

రోస్టర్ ప్రాతిపదికన నోటిఫికేషన్ ఇవ్వాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ప్రభుత్వ పాలన శాస్త్రం విభాగంలో రోస్టర్ ప్రాతిపదికన నోటిఫికేషన్ ఇచ్చి పార్ట్‌టైం లెక్చరర్ల నియామకాలు చేపట్టాలని పలువురు డాక్టరేట్ కలిగిన అభ్యర్థులు శుక్రవారం కేయూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించారు.

కొండల్‌రావుకు ఘనంగా సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ మెడికల్ కళాశాల ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన కొండల్‌రావును శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించారు. మైక్రోబయాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ రాజకొమురయ్య, డాక్టర్ వెంకటగోపినాధ్, డాక్టర్ సూర్యం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పేరు: నర్సింహారాజు
హోదా: సూపరింటెండెంట్, వరంగల్ హెడ్ పోస్టాఫీసు
అంశం: వినియోగదారుల సేవలు

ఖిలా వరంగల్:

ప్రశ్న: వరంగల్ డివిజన్‌లో ఎన్ని సబ్ డివిజన్లు ఉన్నాయి.?

జవాబు: వరంగల్ డివిజన్ అర్బన్, రూరల్ జిల్లాల్లో విస్తరించి ఉంది. తపాలాశాఖకు నాలుగు సబ్ డివిజన్లు వరంగల్(ఎస్), వరంగల్ (ఎన్) నర్సంపేట, మహబూబాబాద్ ఉన్నాయి.

ప్రశ్న: ఎంతమంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.?

జవాబు: వరంగల్ డివిజన్ పరిధిలో సూపరింటెండెంట్‌తో పాటు మొత్తం 788 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

ప్రశ్న: డివిజన్‌లో గ్రేడ్ అధికారులు ఎంతమంది ఉన్నారు.?

జవాబు: గ్రేడ్ అధికారులు 346 మంది ఉన్నారు. బ్రాంచి కార్యాలయాలు 303, సబ్ కార్యాలయాలు 42, హెచ్ఓలు 2, ఉన్నాయి. ఇద్దరు అసిస్టెంట్ సూపరింటెండెంట్లు పర్యవేక్షిస్తున్నారు. ఏ క్లాస్ తపాలాశాఖలు డోర్నకల్, నర్సంపేట, న్యూ మహబూబాబాద్, తొర్రూర్, బీ క్లాస్ తపాలాశాఖలు దేశాయిపేట, ధర్మారం, కేసముద్రం, కురవి, మరిపెడ, నెక్కొండ, పర్వతగిరి, వర్ధన్నపేట పని చేస్తున్నాయి.

ప్రశ్న: ఖాతాదారులకు ఏ విధమైన సేవలు అందిస్తున్నారు.?

జవాబు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేస్తున్నాం. ఖాతాదారులకు అత్యంత సాంకేతిక పరమైన సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తున్నాం.

ప్రశ్న: ఖాతాదారులకు ఎన్ని రకాల సేవలు అందుతున్నాయి.?

జవాబు: తపాలాశాఖ ఉత్తరాలను చేరవేస్తూనే సేవింగ్, రికరింగ్ డిపాజిట్స్, పోస్టల్ శాఖ మినీ బ్యాంకు పనిచేస్తుంది. ఇతర సేవలు ఆధార్ కరక్షన్ సెంటర్, ఉపాధి హామీ పథకం, ఆసరా పెన్షన్, ఆన్‌లైన్ సేవలు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ బాండ్ పేపర్స్, ఇతర సేవలు అందుతున్నాయి.

సంకటహర చతుర్థిపూజలు


ప్రత్యేక అలంకరణలో శ్వేతార్కుడు

కాజీపేట: కాజీపేట శ్వేతార్కమూలగణపతి దేవాలయంలో శుక్రవారం రాత్రి సంకటహర చతుర్థిపూజలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆలయ వ్యవస్థాపకుడు అనంతమల్లయ్యశర్మ ఆధ్వర్యంలో శ్వేతార్కుడికి సప్తవర్ణాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ భవన్‌లో అన్నదానం నిర్వహించారు.

గర్భిణికి సపర్యలు

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో శుక్రవారం ప్రయాణికురాలైన ఓ నిండు గర్భిణికి కాజీపేట ఆర్పీఎఫ్ మహిళా పోలీసులు సపర్యలు చేసి 108లో ప్రసవానికి ఆస్పత్రికి తరలించారు. వివరాలిలా ఉన్నాయి... ఆదిలాబాద్ జిల్లా రెచ్చిని రోడ్డుకు చెందిన లావణ్య తన భర్త శశికాంత్, మామతో సికింద్రాబాద్ నుంచి బల్లార్షా వెళ్లే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యలో నెలలు నిండిన లావణ్య రైళ్లో ప్రసవ వేదనతో బాధపడుతుండగా తోటి ప్రయాణికులు రైల్వే సిబ్బందికి, కంట్రోల్ రూంకు సమాచారం అందించారు. రైలు కాజీపేట జంక్షన్‌కు చేరుకోగా రైల్వేస్టేషన్ అధికారులు 108 అంబులెన్స్, ఆర్పీఎఫ్ ఉమెన్ ఫోర్స్ తురణ మధూర్, రమా కుమారిలు బోగివద్దకు వెళ్లి లావణ్యను కిందికి దింపారు. అనంతరం 108లో ప్రసవం కోసం మెటర్నటీ ఆస్పత్రికి తరలించారు.

డాక్టర్ విశ్వనాథరావుకు నివాళి

కాజీపేట: కాజీపేట శ్రీభ్రమరాంబికామల్లికార్జునస్వామి దేవాలయం పాలక వర్గ సభ్యుడు డాక్టర్ విశ్వనాథరావుకు ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఆలయ చైర్మన్ గంపా సాంబమూర్తి, పి.చంద్రమోహన్, వి.నాగేష్, రావుల సదానందం, అనగం యాదగిరి, వి.రఘు, కె.మహేందర్, జి.సతీష్, యుగేందర్, అశోక్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బుస్..బుస్..



హసన్‌పర్తి: హసన్‌పర్తి రెవెన్యూ కార్యాలయంలో నాగుపాము హల్‌చల్ చేసింది. కార్యాలయంలో నాగుపాము ప్రత్యక్షంలో అధికారులు, సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే పామును పట్టేవారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సుబ్బయ్యపల్లికి చెందిన పుట్ట జయాకర్ (జేకే) సంఘటన స్థలానికి చేరుకుని నాగుపామును తమ ఆదీనంలోకి తీసుకున్నాడు.

సమస్యలు పరిష్కరించాలి


కేయూలో సమావేశమైన ఏఎస్‌యూ బాధ్యులు

కేయూ క్యాంపస్: ఆదివాసీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏఎస్‌యూ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలోని గ్రౌండ్‌లో నిర్వహించిన ఆ విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూనివర్సిటీలోను ఆదివాసీ విద్యార్థులు వివిధ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఎస్‌యూ అధ్యక్షుడిగా కొరం ఎర్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పడిగె రాజేష్, కోశాధికారిగా చర్ప రవి, కార్యదర్శులుగా కొమురం ప్రవంతి, సునీల్, ప్రసాద్, శంకర్, నరేష్, తిరుపతి ఎన్నికయ్యారు.

సంక్షిప్తం

క్యాలెండర్ ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: దళిత, బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలోని ప్రధాన గ్రంథాలయం బుద్ధ విగ్రహం వద్ద శుక్రవారం బహుజన న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎకనామిక్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ బి. సురేష్‌లాల్ హాజరై ఆవిష్కరించారు. పూలే ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సంగాని మల్లేశ్వర్, లైబ్రరీ ఇన్‌చార్జి సుజాత, పరిశోధకులు, వివిధ విద్యార్థిసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

కాజీపేట అర్బన్: హన్మకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం వీఆర్ఓ, వీఆర్ఏలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఇటీవల కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంబాపూర్‌లో వీఆర్ఏ సాయిలును ఇసుక మాఫియా హత్య చేసినందుకు నిరసనగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వీఆర్ఏలు అనిల్, స్వరూప, వీఆర్ఓలు రాకేష్, వేణు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై 'టీమాస్' సర్వే

హన్మకొండ చౌరస్తా: గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో పరిధిలో ప్రజల సమస్యలపై తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక(టీమాస్) ఆధ్వర్యంలో కుమార్‌పల్లిలో శుక్రవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శ్యాం మాట్లాడుతూ ప్రభుత్వాలు కోట్ల రూపాయలను వెచ్చిస్తుంటే నగరం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. కుమార్‌పల్లి మార్కెట్‌కు వెళ్లే దారిలో ఏవన్ మటన్ షాపు వద్ద మ్యాన్ హోల్ ప్రమాదకరంగా ఉన్నా స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. నగరాభివృద్ధి కోసం టీమాస్ చేపడుతున్న పోరాటాల్లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి తిరుపతి, రమేష్, సాంబయ్య, శ్యాం,రాజు, రహీం, అనిల్, రాజేశ్, రాజేందర్, మహేష్, శ్రీను పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

మడికొండ: నూతనంగా 33వ డివిజన్ మడికొండలో నిర్మించిన పశువైద్యశాల భవనాన్ని శుక్రవారం మున్సిపల్ అధికారులు ఈఈ, డీఈ, ఏఈలు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బిల్డింగ్‌కు త్వరలోనే ప్రహరీ నిర్మాణం, పెయింటింగ్, గేట్, డోర్లు బిగించి ఉపయోగంలోకి తీసుకవస్తామని తెలిపారు. ఈఈ భిక్షపతి, డీఈ మనోహర్, ఏఈ సతీష్, కాంట్రాక్టర్ శైలేంద్రబాబు పాల్గొన్నారు.

విద్యార్థినులకు కరాటే శిక్షణ

హసన్‌పర్తి: మండలంలోని మడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినులకు కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎంఎస్ఏ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ కరాటేతో ఆత్మస్థైర్యం పెంపొతుందన్నారు. ఈకార్యక్రమంలో కరాటే శిక్షకుడు దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

విద్యారణ్యపురి: పీజీ పొలిటికల్ సైన్స్ మొదటి, మూడో సెమిస్టర్ విద్యార్థులకు కోసం శుక్రవారం ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. కాకతీయ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కె.మల్లేశం ఈ పుస్తకాన్ని రచించారు. కాగా కేయూలో మల్లేశంను ఆ విభాగం ప్రొఫెసర్ జి.వీరన్న నాయక్, ప్రొఫెసర్ సంజీవరెడ్డి అభినందించారు.

కొనసాగుతున్న దీక్షలు

హసన్‌పర్తి: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ హసన్‌పర్తి రెవెన్యూ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ చేపట్టిన దీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు రవి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు నాయకులు ఆరెపల్లి పవన్, భిక్షపతి, రాజు, శ్రీనివాస్, భారతమ్మ, స్వర్ణలత, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

కాంగ్రెస్ 58వ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా ప్రవీణ్


నియామక పత్రాన్ని అందజేస్తున్న కొండేటి శ్రీధర్

హసన్‌పర్తి: కాంగ్రెస్ 58వ డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడిగా పొన్నాల ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన డివిజన్ అధ్యక్షుడు కిషన్‌నాయక్, పోలం అనిల్ రెడ్డి, పున్నంచందర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చలో హైదరాబాద్‌కు తరలిరావాలి

కాజీపేట రూరల్: ఈ నెల 7న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే రజకుల బహిరంగ సభకు తరలిరావాలని చాకలి ఎస్సీ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రజకులందరు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

కార్మికుల సంక్షేమానికి సహకరించాలి

హన్మకొండ చౌరస్తా: కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, సర్వీస్ ఫాంలను అందించి వారి సంక్షేమానికి సహకరించాలని వాణిజ్య, వ్యాపార దుకాణాల యజమాన్యాలను కాకతీయ ఆల్‌షాప్స్ వర్కర్స్ యూనియన్ నాయకుడు రవి కోరారు. ఈ మేరకు హన్మకొండ చౌరస్తాలో గల పలు వాణిజ్య, వ్యాపార సంస్థల యజమాన్యాలను కలిశారు. కార్యక్రమంలో సురేష్, భిక్షపతి, బాబూరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ సభ్యత్వ నమోదు పత్రాల విడుదల

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని మొదటిగేట్ వద్ద ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం సభ్యత్వ నమోదు పత్రాలను ఆ సంఘం ఇన్‌చార్జి ఆలువాల కార్తీక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ బాధ్యులు కమలేష్, నెల్సన్, వెంకటేష్, సునీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం

కాకతీయ యూనివర్సిటీలోని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఇన్‌చార్జీలు నగేష్, కరియప్ప, నాగమధు యాదవ్‌లను కేయూ బాధ్యులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. కేయూ అధ్యక్షుడు దురిశెట్టి మధుకర్, బాధ్యులు దిలీప్, రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, నగేష్, శ్రీకాంత్, బాలకృష్ణ, మహేష్, రవి, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.